దరఖాస్తుల పరిశీలనలో లబ్ధిదారులు పాల్గొనాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న టీఎన్జీవోస్ నాయకులు

నల్లగొండ, డిసెంబర్ 17: ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను జనవరిలో పరిశీలన చేయనున్నందున లబ్ధిదారులు పరిశీలన బృందాలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మంగళవారం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌తో కలిసి ఇండ్ల దరఖాస్తుల పరిశీలనపై సంబంధిత అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్యారెంటీల్లో భాగంగా ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేయని వారు, గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్, ఎల్‌పీజీ సిలిండర్ సబ్సిడీ రాని వారు ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ అన్నారు. కాన్ఫరెన్స్‌లో హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, ఆయా మండలాల ప్రత్యేకాధికారులు, ఆర్డీఓలు, తాసీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు టీఎన్జీఓస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళి, కార్యదర్శి జె. శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన కామన్ మెనూలో ఆహార పదార్థాలు ఎంత ఇవ్వాలనే క్లారిటీ లేదని, ప్రస్తుతం ఈ మెనూ అమలు చేయలేని విధంగా ఉండడంతో సమీక్షించి క్లారిటీ ఇవ్వాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో డీఏ రాజు, గోవర్ధన్, భీమగాని రణదివే, సత్యనారాయణ, సైదానాయక్, బాలకృష్ణ, రామకృష్ణారెడ్డి, రమ్యసుధ పాల్గొన్నారు.

నార్కట్ పల్లి మండలంలోని బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు సమీపంలో వెల్‌నెస్ కేంద్రం ఏర్పాటు చేయటానికి భూమి కేటాయింపుతో పాటు ఇతర అనుమతులు ఇవ్వాలని వెల్‌నెస్ కేంద్రం నిర్వాహకుడు రాజేందర్ మంగళవారం కలెక్టర్ ఇలా త్రిపాఠిని కోరారు.

వసతి గృహాల్లో మెనూపై క్లారిటీ ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి

నల్లగొండ : పెంచిన డైట్ చార్జీలతో వసతి గృహాల్లో కొత్త మెనూ అమలు చేయాలన్న ప్రభుత్వ గైడ్‌లైన్స్‌పై సమీక్ష చేసి ఎంత పరిమాణంలో ఇవ్వాలో క్లారిటీ ఇవ్వాలని హాస్టల్ లంటే డబ్బులు పంపాలని బెదిరిస్తున్నట్లు చెప్పారు. అలాంటి వాటిని ప్రజలు నమ్మి మోసపోవద్దని, అలాంటి ఫోన్లు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇటీవల టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళకు కాల్ చేసి ముంబై నార్కోటిక్స్ పోలీసులమని చెప్పి బాధితురాలి బ్యాంక్ నుంచి రూ.5 లక్షలు లూటీ చేశారని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాంటి ఫోన్లు వస్తే వెంటనే 1930కి గానీ, https//www.cYbercrime.gov.in/ లో రిపోర్ట్ చేసి దగ్గరలో ఉన్న పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ శరత్‌చంద్రపవార్

నల్లగొండ సిటీ, డిసెంబరు 17 : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. ఇటీవల సైబర్ నేరస్తులు సామాన్య ప్రజలు, ఉద్యోగస్తులను టార్గెట్‌గా చేసుకొని ముంబై, నార్కోటిక్స్, సీబీఐ పోలీసులమని చెప్పి మీపేరు మీద పార్సిల్ ఇరాన్, ఇరాక్, ఇజ్రాయిల్ దేశాలకు వెళ్లేందుకు బుక్ కాగా దానిని తాము పట్టుకున్నామని, కేసు నమోదు చేస్తే ఉద్యోగం పోతుందని చెబుతున్నారని పేర్కొన్నారు. కేసు నమోదు కాకుండా ఉండా

సర్వే నిర్వహించి ఫ్లోరోసిస్ బాధితులను గుర్తించాలి

- డీఎంహెచ్‌ఓ పుట్ల శ్రీనివాస్

మర్రిగూడ, డిసెంబర్ 17 : మండలంలోని గ్రామాల్లో ఉన్న ఫ్లోరోసిస్ బాధితులను గుర్తించాలని డీఎంహెచ్‌ఓ పుట్ల శ్రీనివాస్ సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ దవఖానలో వైద్యాధికారులు, ఆశ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంటింటి సర్వే నిర్వహించి ఫ్లోరోసిస్ బాధితులను గుర్తించాలని ఆదేశించారు. ఆశ కార్యకర్తలు క్రియాశీలకంగా పనిచేయాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ డీఎంహెచ్‌ఓ డా.వేణుగోపాల్ రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు కళ్యాణ్ చక్రవర్తి, కృష్ణకుమారి, సూపరిండెంట్ డాక్టర్ శంకర్, వైద్యులు దీపక్, సుమన్ పాల్గొన్నారు.

నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన పసుపులేటి నాగేశ్వర్‌రావును మంగళవారం పెన్షనర్స్‌డే సందర్భంగా హైదరాబాద్‌లో సన్మానించారు. కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొక్కుల దేవేందర్, గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శాగంటి అయోధ్య పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి గణిత టాలెంట్ టెస్ట్‌కు గట్టుప్పల్ విద్యార్థి

విద్యార్థిని అభినందిస్తున్న ఎంఈఓ అమృతాదేవి

గట్టుప్పల్, డిసెంబర్ 17 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి గంజి ఆకాశ్ గణిత టాలెంట్ టెస్ట్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఎంఈఓ అమృతాదేవి తెలిపారు. మంగళవారం ఎంఈఓ విద్యార్థిని అభినందించి మాట్లాడారు. ఇటీవల జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో మొదటి స్థానంలో నిలిచినట్లు చెప్పారు.

ఏఎస్‌రావు టాలెంట్ టెస్టులో ఏకలవ్య విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

రామగిరి, డిసెంబర్ 17: డాక్టర్ ఏఎస్‌రావు అవార్డు కౌన్సిల్ హైదరాబాద్ వారు నిర్వహించిన మాథ్స్ అండ్ సైన్స్ టాలెంట్ టెస్టులో జిల్లా కేంద్రంలోని ఏకలవ్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి సెకండ్ లెవల్‌కు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సెకండ్ లెవల్‌కు ఎంపికైన విద్యార్థులు జె.సంజన్ శ్రీబన్సాల్, విషాల్‌రెడ్డి, జె.రోహిత్, ఎం.అభివర్ధన్‌రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు శ్రీపతిరెడ్డి, మారం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పీఏసీఎస్ చెల్లింపుల కోసం ఫోన్‌పే సౌకర్యం

చిట్యాల, డిసెంబర్ 17 : రైతుల చెల్లింపుల కోసం ఫోన్ పే సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామని, దానిని వినియోగించుకోవాలని వెల్మినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి అన్నారు. మంగళవారం పీఏసీఎస్ చెల్లింపు కోసం ఫోన్ పే సౌకర్యాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు రైతులు నగదు రూపంలోనే చెల్లింపులు చేసే వారని, ప్రస్తుతం ఫోన్ పేను కూడా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు : సబ్ కలెక్టర్

మిర్యాలగూడ, డిసెంబర్ 17: ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని సర్వే నం.626లో ప్రభుత్వ భూమి 3.30 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అక్రమ కట్టడాలను జేసీబీతో తొలగించారు. పోలీసు బందోబస్తు సాయంతో ప్రభుత్వ భూముల్లో నిర్మించిన ప్రహరీని, ఇంటి నిర్మాణానికి వేసిన పిల్లర్లను తొలగించారు. ఆ భూమిలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఆయన వెంట తాసీల్దార్ హరిబాబు, ఆర్ఐలు రామకృష్ణ, సత్యనారాయణ, శ్యాంసుందర్ ఉన్నారు.

చైర్మన్, తాసీల్దార్ మధ్య వాగ్వాదం

అద్దంకి- నార్కట్‌పల్లి రహదారి వెంట సర్వే నం.626లోని ప్రభుత్వ భూమిని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ సోదరి రాయపూడి భవాని ఆక్రమించినట్లు గుర్తించిన రెవెన్యూ అధికారులు ఫెన్సింగ్‌ను, ఇతర కట్టడాలను తొలగించారు. ఆక్రమణకు గురైన 3 గుంటల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సమయంలో మున్సిపల్ చైర్మన్, తాసీల్దార్ హరిబాబు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. తమది పట్టా భూమిని అని, కనీసం నోటీసులు ఇవ్వకుండా కూల్చడం ఏంటని భార్గవ్ నిలదీశారు. అది ప్రభుత్వ భూమి అని తమ విచారణలో తేలడంతో సబ్‌కలెక్టర్ ఆదేశాల మేరకు స్వాధీనం చేసుకున్నట్లు తాసీల్దార్ తెలిపారు.

దళితులు, గిరిజనులపై కాంగ్రెస్ సర్కారు దమనకాండ

- లగచర్ల రైతులపై అక్రమ కేసులు బనాయించి జైళ్లలో నిర్బంధం
- ప్రభుత్వ తీరుపై బీఆర్ఎస్ నిరసన
- ర్యాలీలు, అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు

మిర్యాలగూడ : అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

హాలియాలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న అనుముల మండల బీఆర్ఎస్ నాయకులు

త్రిపురారంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

నల్లగొండ, డిసెంబర్ 17: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే దళితులు, గిరిజనులపై దమనకాండ పెరిగిపోయిందని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి విమర్శించారు. వికారాబాద్ జిల్లాలోని లగచర్ల రైతులపై అక్రమ కేసులు బనాయించి జైళ్లలో నిర్బంధించడాన్ని నిరసిస్తూ మంగళవారం జిల్లా కేంద్రంలోని డీఈఓ ఆఫీస్ ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ లగచర్ల రైతులపై అక్రమ కేసులు బనాయించి జైళ్లలో పెట్టడం కాంగ్రెస్ రాక్షస పాలనకు నిదర్శనమన్నారు. ఫార్మాసిటీ కోసం రైతుల భూములు లాక్కోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. దీనిని వ్యతిరేకించిన రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్ర హింసలకు గురి చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. రామన్నపేటలోనూ అదానితో కుమ్మక్కై సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం రైతులను తీవ్ర ఇబ్బందులను గురి చేసినట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతాంగంపై చేస్తున్న అరాచకాలు, అణచివేతల నుంచి కాపాడాలని భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు వినతిపత్రం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కటికం సత్తయ్య గౌడ్, బొర్ర సుధాకర్, మాలె శరణ్యారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, నాయకులు వంగాల సహదేవరెడ్డి, మైనం శ్రీనివాస్, కొండూరు సత్యనారాయణ, కరీం పాషా, జమాల్ ఖాద్రి, రావుల శ్రీనివాస్‌రెడ్డి, పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, దేప వెంకట్‌రెడ్డి, అయితగోని యాదయ్య, దండంపల్లి సత్తయ్య, మధుసూదన్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, కందుల లక్ష్మయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వానికి సద్బుద్ధి ప్రసాదించాలి: మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : రాష్ట్ర ప్రభుత్వానికి సద్బుద్ధి ప్రసాదించాలని, రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్బంధ విధానాలకు స్వస్తిపలికి వారికి మేలు చేసేలా చూడాలని కోరుతూ బీఆర్ అంబేద్కర్‌కు విన్నవించినట్లు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు బుధవారం పట్టణంలోని రెడ్డికాలనీలోగల బీఆర్ఎస్ కార్యాలయం నుంచి పార్టీ కార్యాకర్తలు, నాయకులతో కలిసి ఆయన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సాగర్‌రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డితో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ ఫార్మాసిటీకి వ్యతిరేకంగా పోరాడిన లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించడం, రైతులకు బేడీలు వేయడం ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. రైతులపై ప్రభుత్వం నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల ప్రభుత్వ తీరు మారకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, నాయకులు ధనావత్ చిట్టిబాబునాయక్, బైరం సంపత్, జొన్నలగడ్డ రంగారెడ్డి, పాలుట్ల బాబయ్య, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, మట్టపల్లి సైదులుయాదవ్, కుందూరు వీరకోటిరెడ్డి, ఆంగోతు లలితాహతీరాంనాయక్, ధనావత్ బాలాజీనాయక్, చౌగాని భిక్షంగౌడ్, కుర్ర శ్రీనునాయక్, రవినాయక్, ఎండీ.ఇలియాస్, పెద్ద కోటేశ్వర్‌రావు, షోయబ్, సాధినేని శ్రీనివాస్‌రావు, వజ్రం, భీమ్లానాయక్, అయోధ్య, జెర్రిపోతుల రాములుగౌడ్, రామకృష్ణ, నంద్యాల శ్రీరాంరెడ్డి, కట్టా మల్లేశ్‌గౌడ్, మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, చిర్ర మల్లయ్యయాదవ్, గుడిసె దుర్గాప్రసాద్, గయాస్ పాల్గొన్నారు.

రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి : మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట(దేవరకొండ) : లగచర్ల రైతులపై రాష్ట్ర ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేయాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం దేవరకొండ బస్టాండ్‌వద్ద ఉన్న బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజాకార్లను తలదన్నే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి పాలన ఉందన్నారు. లగచర్లలో రైతులకు చిత్ర హింసలకు గురి చేసి వారి భూములు లాక్కోవడం అన్యాయమన్నారు. 12 నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ వివిధ మండలాల అధ్యక్షులు టీవీఎస్.రెడ్డి, వల్లపు రెడ్డి, దస్రూనాయక్, మాజీ వైస్ ఎంపీపీ సుభాశ్‌గౌడ్, నాయకులు శంకర్‌నాయక్, శ్రీనివాస్‌గౌడ్, జర్పుల లోక్యానాయక్, తుల సీరాం, వెంకటయ్య, నీలా రవికుమార్, జాని, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, రేణు, ఇలియాస్ పటేల్, మధు, గోవర్ధన్, బాలవర్ధి రాజు, వడ్డ్య బాలు పాల్గొన్నారు.

హాలియాలో

హాలియా : లగచర్ల గిరిజన రైతులపై అక్రమంగా కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం హాలియాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీశ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, మాజీ ఎంపీపీ అనుముల ఏడుకొండల్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు చాపల సైదులు, రావుల లింగమ్మ లింగయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు ఉడ్తూరి శ్రీనివాసరెడ్డి, ఆవుల సైదులు, సురభి రాంబాబు, మీసాల నర్సింహ, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, యూత్ అధ్యక్షుడు సైదాచారి, దుండిగల్ల శ్రీను, హుస్సేన్, మగ్బూల్ పాల్గొన్నారు.

- త్రిపురారం : మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటాచారి, నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామెర్ల జానయ్య, రైతుబంధు సమితి జిల్లా మాజీ డైరెక్టర్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మట్ట వెంకట్‌రెడ్డి, నాయకులు బైరం కృష్ణ, శ్యాంసుందర్‌రెడ్డి, చింతకాయల యాదయ్య, దస్తగిరి, సయ్యద్ పాల్గొన్నారు.
- తిరుమలగిరి(సాగర్) : బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిడిగం నాగయ్య ఆధ్వర్యంలో మండలంలోని కొంపల్లి గ్రామంలోగల డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు పి.పెద్దిరాజు, కొత్తపల్లి శ్రీను, వీరబోయిన మల్లిఖార్జున్, పల్లె నరేశ్, కోమల్ల బుచ్చిబాబు, ఇరిగి రవి, పల్లె శ్రవణ్, మహేశ్ పాల్గొన్నారు.
- చండూరు : లగచర్ల రైతులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు కురుపాటి సుదర్శన్, మాజీ మండలాధ్యక్షుడు పెద్దగోని వెంకన్నగౌడ్, తుమ్మలపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు కురుపాటి లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ కావాలి మంగమ్మాప్రసాద్, బీఆర్ఎస్వీ అధ్యక్షుడు పనస లింగస్వామి, నాయకులు బేరె చంద్రశేఖర్, కిరణ్, అనిల్ పాల్గొన్నారు.
- మర్రిగూడ : బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, రైతుబంధు సమితి మాజీ కన్వీనర్ బచ్చు రామకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ పందుల యాదయ్యగౌడ్, సీనియర్ నాయకులు రామిడి వెంకటరమణారెడ్డి, చెర్కు లింగంగౌడ్, పొనుగోటి విజయరామారావు, ఊరిపక్క నగేశ్, అయిలీ లక్ష్మీనర్సింహ, మాజీ సర్పంచులు నల్ల యాదయ్య, కుంభం మాధవరెడ్డి, మునగాల అంతిరెడ్డి, ఎడ్ల శ్రీరాములు, నాయకులు వల్లంల సంతోష్ యాదవ్, చెర్కు శ్రీరామ్‌గౌడ్, కొల్కులపల్లి యాదయ్య, పగడాల రఘు, ఎన్.గోపీనాయక్, బీరప్ప, చాంద్ పాషా, భిక్షం, శ్రీశైలం, ముత్యంరెడ్డి, సైదులు, అంతయ్య, ప్రకాశ్, రాములు పాల్గొన్నారు.
- మునుగోడు : మండల కేంద్రంలోని చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి వినతిప్రతం అందించారు. కార్యక్రమంలో నాయకులు మందుల సత్యం, పగిళ్ల సతీశ్, మారగోని అంజయ్యగౌడ్, ఈద శరత్‌బాబు, గజ్జల బాలరాజుగౌడ్, యడవల్లి సురేశ్, జంగిలి సాంబయ్య, నందిపాటి వెంకన్న, దోటి కర్నాకర్, బండారు శ్రీనివాస్, ఐతగోని విజయ్‌కుమార్‌గౌడ్, సాదు రాము, సురేశ్, బోయ లింగస్వామి, నర్సింహ, బోయపర్తి సుఖేందర్ పాల్గొన్నారు.

కొడంగల్ నియోజకవర్గం రేవంత్‌రెడ్డి జాగీరా?

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, డిసెంబర్ 17 : తాతల కాలం నాటి భూములను లాక్కోవద్దని పది నెలలుగా బతిమిలాడుతున్నా పట్టించుకోకుండా లగచర్ల రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నదని, కొండగల్ నియోజకవర్గం సీఎం రేవంత్‌రెడ్డి జాగీరా? అని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నకిరేకల్‌లోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి చిరుమర్తి లింగయ్య వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతుల చేతులకు బేడీలు వేసిన తీరు కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు అద్దం పడుతోందన్నారు. రైతుల భూములను బలవంతంగా లాక్కోని అదానికి, తన అల్లుడికి అప్పజెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని, రైతులను వేధింపులకు గురి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి సద్బుద్ధి ప్రసాదించాలని రాజ్యాంగ నిర్మాతను వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ తరాల బలరాం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, కౌన్సిలర్ పల్లె విజయ్, మాజీ ఎంపీటీసీలు రాచకొండ వెంకట్, గుర్రం గణేశ్, నాయకులు తక్కెళ్లపల్లి ప్రభాకర్‌రావు, నోముల కేశవరాజు, పేర్ల కృష్ణకాంత్, రావిరాల మల్లయ్య, దైద పరమేశం, గుండగోని జంగయ్య, ఏదుళ్ల వెంకటరమణ పాల్గొన్నారు.

చండూరు : తుమ్మలపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మర్రిగూడలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


మునుగోడు : అంబేద్కర్ విగ్రహానికి వినతిప్రతం అందించి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

పెద్దవూర : అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మాజీ సీఎం కేసీఆర్‌తో అశోక్‌గౌడ్

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన అశోక్‌గౌడ్

శాలిగౌరారం, డిసెంబర్ 17 : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను మంగళవారం బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెవుగాని అశోక్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

'పిడికెడు మట్టి' నవలకు పురస్కారం

రామగిరి, డిసెంబర్ 17: ప్రముఖ కవి, రచయిత అంపశయ్య నవీన్ లిటరరీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే 'ప్రథమ నవలా పురస్కారాల' పోటీల్లో నల్లగొండకు చెందిన బండారు శంకర్ రచించిన 'పిడికెడు మట్టి' నవలకు ద్వితీయ బహుమతి లభించినట్లు శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24న వరంగల్ హనుమకొండలో జరిగే సాహిత్య సదస్సులో తమ నవలకు పురస్కారం అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు.

జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ వాయిదా : డీఈఓ

రామగిరి, డిసెంబర్ 17: విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19, 20తేదీల్లో జరుగాల్సిన జిల్లా సైన్స్ ఫెయిర్, ఇన్‌స్పైర్ అవార్డుల ప్రదర్శన తాత్కాలికంగా వాయిదా వేసినట్లు డీఈఓ బి.భిక్షపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పర్యటనలో మార్పుతోనే కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. మళ్లీ సైన్స్‌ఫెయిర్ నిర్వహించే తేదీలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపార